
# గుర్రం




రూపాయి తొంభై పైస నే ఏదో గల్లంతైంది. జనం లేచి పో రు. ఏమైందో యెవరికీ తెలీదు. సినిమా ఆగి పోయింది. దీపాలు వెలిగిపోయేం .

"ఏట్రో. రూపాయా తొంభై పైస లోనే గలాటా. అల్లంతా డబ్బున్ ల్లు. పెద్దోల్లు. ఏటో జరిగిందిరోవ్..." ల్లర క్లాసులోంచి యెవడో అన్నాడు.

మధ్య క్లాసువాళ్ళందరూ దు మెడకాయలు వెనక్కి తిప్పేరు తర వాత వొళ్ళంతా వెనక్కితిప్పి, డలు పారించి, కళ్ళజోళ్ళలోంచి చూ రు.

హాలు యజమాని గబగబ రూ యి తొంభై పైసల్లోకొచ్చేడు. అక్కడ గుమి గూడి వున్న ప్రేక్షకుల్ని "ప్లీజ్ జ్" అంటూ తోసుకువెళ్ళేడు.

ఎవరో మొహం తిరిగి పడిపో మేరు. ఆడదా మగాడా? మగాడే. బ గానే వున్నాడు. దిమిశా దుక్కలా వు ్నడు.

ఎవడో "హార్టు" అన్నాడు. పక్క నున్న సర్టిఫికేట్లు డాక్టరు అతని ండె మీద చెయ్యేసి "కొట్టు కుంటు ందే" అన్నాడు. ఒక ఫైనలియరు బొమ్మ నాడి చూసి "బాగానే వుంది" అంది.

రామనాథం మూర్ఛ పో ర డు. శవాన్ని మోసినట్టు నలుగు రతన్ని బైట పడేశారు. జగన్నాథస్వామిని ర ంలో పెట్టినట్టు ప్రొప్రయిటరు రామన ాన్ని స్వంత కారులో యెక్కించి స్టాసు పత్రికి మోసుకుపోయేడు. దీపాలా యి. తిరిగిన సినిమా ఆరంభమైంది.

హౌస్సర్జను రామనాథం మొ హం మీద మొహంపెట్టి "ఎలా వుంది" అన్నాడు. రామనాథానికి ఏన యా ముత్తువదుల్తూన్నట్టు కా స్త తె వొ స్తూంది.

"నీరసంగా వుంది..." మూలి ు.

"నర్స్! ఈయనకి కా స్త వే వేడి కాఫీ తీసుకురా..." డాక్టరు.

నర్స్ చకచకా వెళ్ళింది. రామ ాథం పక్కమీద లేచి కూచోబోయేడు.

"నో నో! మీరలాగే పడుకోండి. మీకిలా అవడం ఇది మొదటిసారా?" డాక్టరు.

నర్సు కాఫీ తెచ్చింది. డాక్టరు అను మతి మీద రామనాథంలేచి కూ చు ని కాఫీ చప్పరించేడు.

"గాభరా పడకండి. ని మ్మ ళ ం గా తాగండి" నర్సు ఈకాలుమీంచి ఆకాలు మీదికి మారి అంది. తర్వాత ఠీ వి గా నిలబడింది. ఆమె భంగిమచూసి రామ నాథానికి చెయ్యి వొణికింది,

"గా భ రా పడకండి. మీ హా ర్టు బాగానే వున్నట్టుందే..." డాక్టరు.

"నాకు గుండె జబ్బులేదు డాక్టర్.." రామనాథం.

"నాకు తెలుసు. మ రి వా ళ యేం తిన్నారు? ఏదైనా అ జీ ర్ణం చే సె వస్తువు..."

"గుర్రం..." రామనాథం నీరసంగా నసిగేడు.

డాక్టరు నర్సువేపు చూసేడు. నర్సు డాక్టరువేపు చూసింది.

"మీరేదో గుర్రం అంటున్నారు..." డాక్టరు.

"ఔను డాక్టర్, నాకు గుర్రం అంటే భయం..."

మళ్ళీ డాక్టరు నర్సువేపు చూసేడు. నర్సు డాక్టరు వేపుచూసి, పెదిమవిరిచి, ఖుడకదపకుండా అదో నృత్యవిశేషంలా తల అటూ ఇటూ కదిపింది.

"హుఁ! మీరు గుర్రాన్ని ఎక్కడ చూసేరు" డాక్టరు.

"సినిమాలో. నాయకుడూ, నాయకి పంచకల్యాణీ యెక్కి, దౌడుతీయించి, తెరమీంచి సరిగ్గా నా మీదికి దూకించేరు, అంతే. తెలివొచ్చేసరికి, ఇదిగో– ఈ పక్కమీదున్నా ..."

నర్సు నోటికి చెయ్యడ్డం పెట్టుకుని నవ్వాపుకుని, "పీఘాముడ్" అన్నట్టు యెబొట్టర్ను కొట్టి హంసలా నడుచుకుంటూ వెళ్ళిపోయింది.

రాత్రి పదకొండున్నరైంది.

"చూడండి. ఈ మాత్ర వేసుకోండి... రైట్ ...ఈ వార్డులోకి గుర్రాలురావు. హాయిగా పడుకోండి. రేపు టయం చెయ్యవలసిన టెస్టులు చేయించి మిమ్మల్నిసాయంత్రం డిశ్చార్జి చేయిస్తా ...మీరేం చేస్తారు?"

రామనాథం. చెప్పేడు.

"ఈ వూరొచ్చి ఎన్నాళ్ళైంది?"

"నాదీ వూరే..."

"ఓకె...పడుకోండి.

పెద్ద గాడిదలా వున్నాడు. గుర్రమంటే భయంట. ఫూల్ అనుకున్నాడు. డాక్టర్.

రామనాథానికి గుర్రం అంటే అతి భయం. ఆమధ్య వూరెళ్ళి తిరిగొచ్చేడు. రైలు బండీ స్టేషను చేరేసరికి రాత్రి పది దాటింది. కర్మగాలి ఆవేళ రిక్షాల్లేవు. రిక్షా సోదరులంతా సమ్మె కట్టేరు. ఒకే ఒక జటకా వుంది. ఎంత చచ్చులా వున్నా జటకాగుర్రం గుర్రమే మరి. నడిచి పోదామంటే పెట్టె, బెడ్డింగున్నాయి. చివరకి తెగించి జటకా ఎక్కాడు. జటకా చావులమదుం దగ్గరికొచ్చేసరికి గుర్రం స్వాతంత్ర్యం ప్రకటించింది. ముందు ఆగిపోయింది. జటకావాడు దాన్ని బెదిరించేడు. అదిలించేడు. లాభం లేకపోయింది. కమ్చీ చళ్ మనిపించేను. గుర్రం వెనక్కి నడిచింది. మళ్ళీ కమ్చీ చళ్ మనిపించేడు. దాని తల్లితో, అమ్మమ్మతో సంబంధం కలిపేడు. అది వెనక కాళ్ళతో ఫెడీమని తన్నింది.

జటకాలో రామనాథం బేజారై పోయేడు. బండిలో కూచోలేడు – బండి దిగలేడు. ఆపరా బాబూ అంటే, దిక్కు పలుకులూ, ఇయ్యాల దీని బాబులు కినికిరాల' అంటాడు. చెప్పకుండా చెయ్యకుండా భీష్ముడిమీదికి దూకిన పార్థసారథిలా జటకావాడు నేలకి దూకేశాడు. జటకా వెనక్కి తూగిపోయింది. రామనాథం గుమ్మడి కాయలా కిందికి దొర్లిపోయేడు, చావులమదుం సెంటర్లో. గబ లేచి దులుపుకు నిలబడ్డాడు. గుర్రం వెనక యడంకాలు బండి దండెకి ఇవతల పడిపోయింది. దాంతో అది మరీ కిర్రెక్కిపోయి ఫెడీ ఫెడీమని తన్తూ, బండిని గిర్కీలు కొట్టించింది.

జటకావాడు "పంతులూ పంతులూ.." అంటూనే ఉన్నాడు. రామనాథం పెట్టె బెడ్డింగూ చంకల్లో ఇరికించుకుని "శీఘ్రం మంత్రి పలాయనమ్" అని గిరీశం చెప్పినట్టు చీకటి చీకటిగావున్న పక్క సందులోంచి అల్లిపురం దారి పట్టేశాడు.

రామనాథానికి గుర్రం అంటే మహా భయం. గుర్రంచూపంటే భయం. గుర్రం తోకలాంటి దేద్దైనా భయం. గుర్రం మాటే భయం!

ఓ మాటతను రోడ్డుమీద పరాగ్గా నడుస్తుంటే పక్కనించే బుర్ మని స్కూటరు వెళిపోయింది. స్కూటరు నడుపుతున్న అబ్బాయివెనక టంచన్‌గా ఓ అమ్మాయి కూచుంది. ఆ అమ్మాయి జుట్టు అచ్చంగా గుర్రం తోకలావుంది. విసురుగా ఆ గుర్రం తోకలాంటి జుట్టు రామనాథం మొహమ్మీద చళ్ మనిపించి, రెండు సెకన్లు అతని కళ్ళల్లో "ట్విస్ట్" కొట్టి దూరమయిపోయింది.

రామనాథం హడలిపోయేడు. టెంపరేచరొచ్చింది. గుర్రం తోకలాంటి ఆ స్కూటరుపిల్ల జుట్టు రామనాథం కళ్ళముందు మూడ్రోజులు నిద్రలో, మెళుకువలో భామా కలాపం ఆడింది.

గుర్రాన్నే చూడక్కర్లేదు. గుర్రం లాంటి మనిషిని చూస్తేచాలు. అంతెందుకూ. గుర్రం గురించి వింటేచాలు, రామనాథానికి గుండెల్లో పెంకె గుర్రం కదంతొక్కి, తలవంచి, డెక్కతో నేల దువ్వి, చలాంగున మీదికి దూకినట్టయి బెంబేలెత్తిపోతాడు.

అసలు రామనాథానికి ఆఫీసుపని, ఇల్లు తప్పితే వేరే వ్యాపకంలేదు. ఇల్లెప్పుడూ బారుమనే వుంటుంది, కొన్నాళ్ళు రాత్రిపూట హొటలుకెళ్ళి భోంచేసేవాడు. ఈ వెధవ హొటలు మెతుకులు గుర్రాలు కూడా తినవండీ అన్నాడు ఓరాత్రి తన పక్కనే వున్నతను. అంతే. ఆ దెబ్బతో హొటలికి స్వస్తి. తరవాత కొన్నాళ్ళు వండుకొన్నాడు. అది చాలా శ్రమనిపించింది. చివరకి ఓ వెధవ మేనత్తని తెచ్చుకున్నాడు.

పనిచేసే అప్పలమ్మ ముసిల్దయిపోయింది. "బాబూ! శక్తి వుడిగిపోనాది. ఇక నాన్సెయ్యనేను. రేపటి కాణ్ణించీ మా కోళ్ళొస్తాది" అప్పలమ్మ నోటీసిచ్చింది. అప్పలమ్మకోడలు రెండ్రోజులు బాగానే చేసింది పని.

"ఒరే రావుడూ! అప్పలమ్మ కోళ్ళుందే...ఎవరు? పార్వతి. మహా మంచిది స్మీ. నోర్లేదు, ఎంచక్కా తన పని తాను చేసుకుపోతుంది. అది తోమిన చెంబులూ, తప్పేలాలూ మల్లెపువ్వులనుకో. అది తుడిచిన చోట విస్తరంటూ వేసుకోకుండా వణ్ణం తినొచ్చు. మహా మంచి ముండ. చిన్నముండైనా నాలాగే దానికి చచ్చే చాదస్తం..." అత్త పార్వతికి పెద్ద సర్టిఫికేటిచ్చింది.

"ఒరే రావుడూ! ఏవిటో అనుకున్నా. ఈ పార్వతి వుందే. మహా కాస్డీ రోవ్! నాకు కారేజీల కైమైపోతూంది– అంటూ దబ్బడ దిబ్బడ ఆరంభించింది రోవ్. దీన్ని గుర్రాన్ని అదుపులో పెట్టి

...పాయించకపోతే లాభంలేద ...' రెండు రోజుల కిందట పార్వతి ఇచ్చిన సర్టిఫికేటు చింపేసింది అత్త.

రామనాథం బిత్తరపోయాడు. ఏం అవలేక పోయేడు. అత్త పార్వతిని గపాయించడం మొదలు పెట్టింది. పార్వతి అత్తని ఋణాయించిపారేసింది. గలగల గచ్ఛపాదలా దువివే మ్మాంది.

వారం రోజులు తిరగలేదు. ఓసాయంత్రం అత్తకీ పార్వతికీ మధ్య యుద్ధం హెూరాహెూరీగా సాగిపోతూంది. రామనాథం గదిలో ఈజీ చైరులో కూర్చున్నాడు. బిక్కచచ్చిపున్నాడు. పార్వతి రామనాథం గది వసారా మీదికొచ్చి అత్తని మందు వుతూంది. నీకో దండం. నీ పనికో దండం అంటోంది.

'ఓసబ్బో! ఎవర్ని బెదిరిస్తావే! విలవిల్లాడిపోతున్నావు పెద్దంతరంచిన్నంతరం లేకుండా. వెళ్ళు వెళ్ళు. నీ యబ్బలాంటి దింకోర్లొస్తుంది. నువ్వెక్కడ! గజ్జల గుర్రానివే. నాలుక్కాళ్ళూ యెగరేసి దౌడుతీసేదానివి, నువ్వెక్కడ నిలకడగా పడ్తేస్తావ్. గజ్జలగుర్రం!' అత్త మళ్ళీ దులిపింది.

గుమ్మం తెర కిందినించి కదంతొక్కుతూన్న పార్వతి కాళ్ళుపిస్తున్నాయి. పార్వతి కంఠం బొబ్బిలియుద్ధంలో వెలమ వీరుల గుర్రాలు సకిలించినట్టే వుంది. రామనాథం నరాలు బిగుసుకు పోయాయి. మొహం తిరిగిపోయింది. అవాళ్నించీ పార్వతి పనికి వుద్వాసనైపోయింది.

రామనాథం నానాటికీ దిగజారి పోతున్నాడని అత్త గ్రహించింది. పాత జ్ఞాపకాలేమన్నా బాధిస్తున్నాయేమో అనుకుంది. కాని అసలు జబ్బు తెలీదు.

"ఒరే రావుడూ! ఇలా ఆఫీసుకీ యింటికీ వుస్తెపోతే నీ ఆరోగ్యం నాస్తా చెడిపూరుకుంటుందిస్మీ. తిన్న ఋణం వంటికి బట్టాలా? పాతమార్కెట్టు దగ్గిర ఎవరో దాసుగారు భారతం పురాణకథ బాగా చెపుతున్నారట్ట. ఓమార్రైనా వెళ్ళి వినకూడదా? పుణ్యం పురుషార్థం వుంటుంది. నన్నుకూడా వోసారి తీసుకెళ్ళరాదా?' అంది.

ఓరాత్రి రామనాథం అత్తతో కూడా బైల్దేరేడు. అవాళరాత్రి ఏదో కారణంవల్ల దాసుగారు భారతం ఆపి "లవకుశ" హరికథ చెపుతున్నాడు. కథ రాములవారి అశ్వమేధ యాగం దగ్గిర కొచ్చింది. దాసు యాగాశ్వాన్ని బాగా వర్ణించేడు. సూర్యుళ్ళా మెరిసి పోతూన్న ఆ గుర్రం మెరుపులా పరుగులెత్తిందన్నాడు. రామనాథానికి గుండె దడదడ్లాడింది. వింటూన్న వాళ్ళందర్నీతోసుకునిగుర్రం తనమీదికే వచ్చినట్టైంది. అత్తనికూడా మర్చిపోయి యింటిదారి పట్టేడు. తోవపొడుగూనా రాములవారి గుర్రం వెనకబాటునేవచ్చి మట్టుకు పోతుందేమో అని బెదబెదలాడిపోయేడు.

తిని కూచోలేక ఈ అశ్వమేధ యాగాలు గుశ్శమేధయాగాలూ ఏవిటి. గుర్రాన్ని విచ్చలవిడిగా వొదిలేడం, అది యెటెళ్తే, యెంతమేరవెళ్తే, అక్కడందర్నీ మాతో యుద్ధం చేస్తావా, లేక మాకు దాసోహం అవుతావా అని కవ్వించడం. అర్థవుందీ? కయ్యానికొక్కాలు దువ్వడం. ఒళ్ళు తీట దేరిపోతే యిలాంటివస్తే. కాని దేవుడుకదా, రాములవారే యిలా యెందుకు చేసేరో అని నాలిక్కరుచుకున్నాడు, రామనాథం.

రామనాథం కాలేజిలో చదూకొంటూన్న రోజుల్లో అన్నిట్లో ఫస్టు. అతని మార్కులు చూసి తోటిఅబ్బాయిలు కళ్ళు కుట్టుకునేవారు. అమ్మాయిలు ముచ్చట పడేవాళ్ళు. వాళ్ళవీధిలోనే వున్న ప్లీడరు వియ్యన్న కూతురు రమ రామనాథం సహాధ్యాయిని. అతనంటే ఆ పిల్లకీ చెడ్డ యిది. తండ్రితో తరుచు రామనాథం "జీనియస్సు" అంటూండేది. ప్లీడరాలోచించేడు. ఇదేదో వ్యవహారమే అనుకున్నాడు.

రామనాథం దుక్కద్దాల కళ్ళజోళ్ళోంచి అప్పుడప్పుడు రమకేసి చూసేవాడు. పాఠాలు అర్థంచేసుకోడంలో అతనికి మాంచి తెలివుంది. కాని అమ్మాయి చూపుల్లో లిపి చదవలేడు. రమ తన భార్య అయిందంటే నమ్మలేక పోయేవాడు కొత్తలో. అతనికో పెద్ద కంపెనీలో చిన్న గుమాస్తా వుద్యోగమైంది. ముందు ముందు అల్లుడు పెద్ద ఆఫీసరౌతాడని ఆశపడ్డాడు వియ్యన్నవకీలు.

కాని రామనాథం ఆఫీసరవలేదు. ఆ ఆఫీసులో కొందరు లా గ్రాడ్యుయేట్లు కూడా గుమాస్తాపని చేస్తున్నారు.

అసలు కథ ఇక్కడే మలుపు తిరిగింది. ఆఫీసు సిబ్బంది అంతా ఏదో వుత్సవంజరిపిస్తున్నారు.జనరల్ మేనేజరు, ఆయన సతి మొదలు ఆడ మగ చాలా మంది వున్నారు. అక్కడ అనుకోకుండా రమ రెండుమూడు పాటలు పాడవలసి వచ్చింది. అందరూ బలవంతం చేసేరు. రమ రామనాథంవేపు చూసింది. అతను దుక్క కళ్ళద్దాల్లోంచి నవ్వుతూ "యస్" అని తల వూపేడు. "చాలా బాగా పాడిందే!" "సింప్లీ బ్యూటిఫుల్" "అహ-ఒహెూ...కోయిల" "భరతపక్షి" రకరకాలుగా పొగిడేరు అంతా. రామనాథం సంతోషం, గర్వం జోడుగుర్రాల బగ్గీమీద తేలిపోయేడు ఆకాశంలో మబ్బుల అంచులమీద.

ఇంటికి వచ్చేకా రమ బుంగమూతి పెట్టింది.

"నన్నెందుకలా తోసేరు అందర్లోకి?"

"గుర్రం! నువ్వేమంటున్నావో నా కర్థంకాలేదు. నిన్నంతా అలా పొగుడుతూంటే, నువ్వేమాట లేవిటి?"

"పోనిద్దురూ. ఎప్పుడో చిన్నప్పుడు నేర్చుకున్న సంగీతం. తప్పులొస్తాయేమో అని భయమేసింది..."

"అందులో తప్పులున్నాయో వొప్పులున్నాయో ఎవడికి తెలుసు. మా ఆఫీసు వాళ్ళందరికీ సంగీతం, "హీబ్రూ" సమానంగా తెలుసు. ఇంతకీ నీ కంఠం


ఉచితం
ఒక కూపన్,
దీనివల్ల మీకు
35 పైసలు
సింథాల్ టాయిలెట్
పౌడర్ ధరలో
మిగులును.
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
CINTHOL
ప్రతి సింథాల్-శరీర దుర్గంధమును తొలిగించి, సౌందర్యమును
కలిగించే సబ్బు-యొక్క (రేపర్) కాగితపు పైమూత
లోభాగమున గల-ఒక ప్రత్యేక కూపన్ సింథాల్ టాయిలెట్
పౌడర్ ఏ డబ్బీ ధరలోనైనా (పెద్దది, కుటుంబసైజు లేక-పొదు
పైన చాల పెద్ద సైజు) మీకు 35 పైసలను మిగుల్చును.
సౌమ్యమైన సువాసన గల సింథాల్ సబ్బులో మరియు టాయిలెట్
పౌడర్‌లో ప్రత్యేక సౌందర్యకారియైన పదార్థం జి.11
(హెక్సాక్లోరోఫీన్) గలదు.
సింథాల్ సబ్బు చాలాకాలము వాడుకకు వచ్చును మరియు
తక్కువ ఖర్చు.
రూఢిగా రెట్టింపు నమ్మికతో రోజల్లా హాయిగొలిపే
పరిశుభ్రంగా నుండుటకు వాడండి -
సింథాల్ టాయిలెట్ పౌడర్
మరియు 35 పైసలను మిగుల్చుకోండి.
INTERPUB/GC 7 TL

కమ్మగావుంది. నువ్వుకూడా ..."

"చాల్లెద్దురూ..."

"సరేగాని నీదగ్గిర సంగీతం నేర్చుకుందికి కొందరు పిల్లలొచ్చేలాగుంది. మా జి. యమ్. భార్య అంది 'మిస్టర్ రామనాథం, నీభార్య చాలా టాలెంటెడ్ లేడీలావుంది. మన సమాజంలో అమె ఏదైనా ముఖ్యపాత్ర నిర్వహిస్తే సమాజానికి చాలా వుపయోగంగా వుంటుంది' అని.

"ఎందుకులెద్దురూ. మనకొక హోదాలేదు. హోదాకోసం నేను పాకులాడ్డంలేదనుకోండి. అయినా మనకెందుకూ అనౌసరం బెడద."

"నువ్వు తెలివైన దానివేగాని, అప్పుడప్పుడు ఫూల్ లా ప్రవర్తిస్తావు. ఇది నవయుగం. ముందుకొస్తేనే ముందుగతి. వెనకబడితే వెనకే..." చిన్న వుపన్యాసం యిచ్చేడు.

రామనాథం పెళ్ళాన్ని 'గుర్రం' అని ముద్దుగా పిలిచేవాడు. రమ నిజంగా పంచకల్యాణి గుర్రంలా వుంటుంది.

రమ-రమాదేవి- కాలనీ మహిళా సమాజం సాంస్కృతికశాఖకి కార్యదర్శిని అయ్యింది. పిల్లలకి డ్యాన్సుబడి తెరిపించింది. సంగీతం, హిందీ తను స్వయంగా చెపుతూంది. మందకొడిగా వున్న సమాజం కొత్త చైతన్యం పుంజుకుంది. పెద్దపెద్ద ఆఫీసర్ల భార్యల దృష్టిలో అవిడ ఒక 'మస్ట్'గా తోచింది.

రామనాథం నడకలో టెక్కొచ్చింది. భార్యతో కొత్త దర్జాతో వూళ్ళో షాపింగుకి వెళుతున్నాడు. అమెని తోవలో ఎందరో పలకరిస్తారు. ఎన్నో వ్యాపకాలు. అతన్ని పలకరించే వాళ్ళరుదు.

రమాదేవి యెక్కడికైనా వెళ్లాలంటే కంపెనీకారో, వ్యానో దొరుకుతుంది. సాయంత్రం వేళైతే భార్యతో రామనాథం కూడా వెళ్ళేవాడు. అప్పుడు డ్రైవరు భార్యతో బాటు తనకీ సలాం పెట్టేవాడు. ఎక్కినప్పుడూ దిగినప్పుడూ తలుపుతీసి పట్టుకునేవాడు. ఇతర సమయాల్లో తనకి సలాంమాట దేవుడెరుగును, తనని చూస్తూనే సిగరెట్టు దమ్ము గట్టిగా లాగి మొహం అటుతిప్పేవాడు.

కాని రామనాథం యిదేం పట్టించుకోలేదు. భార్యకి కాఫీపెట్టి యివ్వడం, ఒక్కొక్కప్పుడు అవిడ ఇంటికి రావడం ఆలస్యమైతే వంటచెయ్యడం సరదాగానే వుంది.

ఒక సంవత్సరం దొర్లిపోయింది.

"ఏమండీ – మీకో మంచి వార్త చెప్పనా?" మొగుడివేపు గోముగా చూస్తూ అంది. రామనాథం "ఏమిటి" అన్నట్టు చూసేడు.

"ఇవాళ నన్ను మహిళాసమాజం కార్యదర్శినిగా ఎన్నుకున్నారు..."

రామనాథం తన చెవుల్ని నమ్మలేకపోయేడు.

"గుర్రం! కంగ్రాట్స్" అని చెయ్యి చాపేడు.


"నేనీ బరువు మొయ్యలేనండీ అంటే జి.యమ్. భార్య వొప్పుకోలేదు. తప్పనిసరైంది..."

* * *

"వీల్లేదు. నువ్వు కాదనకు. నీలాంటి వుత్సాహం, టాలెంటు గల యువతే జనరల్ సెక్రటరీగా వుండాలి, తప్పదు" జి. యమ్. సతి.

"క్షమించండి. నాకు కొన్ని ఇబ్బందులున్నాయి."

ఏమీ యిబ్బందుండదు. ఈ పదవి నువ్వు స్వీకరించితీరాలి. అంతే..." చీఫ్ ఇంజనీరు భార్య ఖచ్చితంగా చెప్పింది.



"మీకు తెలీదు. ఈపనికి, నా పరిస్థితికి నప్పదు. ఎలాచెప్పేది ..." రమ దీనంగా అన్నా.

"నాకు తెలుసు. ఏదైనా ఒక కార్యం తలపెడితే, కావలసిన వాళ్ళందర్నీ బాగుగా కలుసుకొని, పని చకచక సాగించాలి. అంచేత పదిరోజుల్లో మీయింట్లో ఫోను పెట్టిస్తా... జి. యమ్. భార్య.

* * *

"మొత్తానికి ఈ ముళ్ళకిరీటం నా తల మీద పెట్టేరండీ..." రమాదేవి కుర్చీలు ముందు కూర్చుంటూ అంది. రామనాథం ప్లేట్లు సర్దుతున్నాడు భోజనానికి.

ఫోన్! తన యింట్లో... అతని తల తిరిగిపోయింది.

ఇంట్లో ఫోను, యింటిముందు వ్యాను!

"ట్రింగ్... ట్రింగ్... ట్రింగ్.. ట్రింగ్!"

రామనాథం ఫోనెత్తేడు.

"హల్లో – ఎవరు?"

... ... ...

"ఇంట్లోలేదు."

... ... ...

"చెప్పలేను. రెడ్ క్రాసు మీటింగుకి వెళ్ళింది."

... ... ...

"చెప్తా... ఎవరు? ... సేవలు ఆఫీసర్ల భార్యల సంఘం... సెక్రటరీ..."

... ... ...

"నో మెన్షన్."

ఫోను దింపేడు.

ట్రింగ్ ట్రింగ్...

"హల్లో..."

... ...

"లేదు ..."

. . . . . .

"ఊళ్ళోలేదు. హైదరాబాదు వెళ్లింది. గవర్నరు సతి పిలిచింది."

... ...

"క్షమించండి. అవేమీ నాతో చెప్పలేదు."

... ...

"నాలుగైదు రోజు లవుతుంది..."

... ...

"ఉమెన్స్నైటా. అదేవిటో నాకు తెలీదు. క్షమించండి...

... ...

"నోమెన్షన్..."

రామనాథం చచ్చిపోతున్నాడు ఫోన్లో జవాబులు చెప్పలేక.

కాలనీ మహిళామండలి సెక్రటరీ అయిన మరు నిమిషంనించీ రమాదేవి అవకాశం యిస్తే స్త్రీ ఏంచెయ్యగలదో చూపించింది. ఆమె సమయస్ఫూర్తి, సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించేశక్తి స్త్రీలనే కాదు, పురుషుల్ని కూడా ఆశ్చర్యపరిచేయి. ఆమెకి అలుపు లేదు. విసుగులేదు. ఆమె శరీరశక్తికి తరుగులేదు. ఆమె చైతన్యం కాలనీ పొలిమేర్లుదాటి ఊళ్ళో వ్యాపించింది. మహిళాసమాజాలు, భీదకారుణ్య సంఘాలు, చేతిపన్లు, కుటీరపరిశ్రమ కేంద్రాలు అన్నిటితో ఆమెకి సన్నిహిత సంబంధం వుంది.

మానవసమాజం ఒక సినిమాహాలు వంటిది. ఒక హద్దువరకే స్త్రీ పురుష భేదం. తరువాత అంతా ఒకటే. రమాదేవి ఆ హద్దు దాటిపోయింది. రామనాథం కంచె అవతలుండిపోయేడు. సభలకి, సమావేశాలకి ఆవిడతో బాటు అతనికికూడా ఆహ్వానా లందుతాయి. అలాంటిచోట అతనికి సరదాకి బదులు దిగులేస్తుంది. ముళ్ళమీదున్నట్టుంటుంది. తనెవ్వరూ చూడనట్టు, ఖాతరుచెయ్యనట్టుంటుంది.

మొదట్లో ఆవిడ హైద్రాబాదు, విజయవాడ, గుంటూరు మొదలైన వూళ్ళు తనపనిమీదో, ఆహ్వానంమీదో వెళ్ళినప్పుడు తోకలా తనూ వెళ్ళేవాడు. వెళ్ళి అగస్త్యభ్రాతలా ఆమెవెనక తిరిగేవాడు. కాని ఎక్కడా అతనికి ఆవాహనా, విసర్జనాలేదు. పైగా నవ్వుల పాలయేవాడు. తెలీక కొందరు అతన్ని ఆవిడ గుమాస్తా అనుకునేవారు. తెలిసి కొందరు వెంకెతనానికి 'రమాదేవి గుమాస్తా' అనేవారు. తరుచు అతను ఏడవలేక నవ్వేవాడు.

రమాదేవి వుపన్యాసాలు మొదట పత్రికల్లో కెక్కేయి. తరువాత ఆమె వ్యాసాలు రాసింది. ఆమె పిల్లలగురించి రాసినా, పిల్లులగురించిరాసినా, ఆవకాయమీదరాసినా, అమ్మమ్మగురించి రాసినా, పత్రికలు ప్రకటించేయి. పాఠకులు ప్రశంసించేరు. ఆమె ఎక్కడికెళ్ళినా సన్మానమే. ఏంరాసినా బహుమానమే. ఆమె కార్యక్రమానికి అంతు లేదు. ఆమె పులివేషంకట్టి ఆడుతూంటే రామనాథం తోకపట్టుకున్నవాడిలా గిలగిల్లాడిపోతున్నాడు.

విజయవాడలో యిళ్ళు కాలిపోయినా, బీహారులో కాటకం రెచ్చిపోయినా, శ్రీకాకుళంజిల్లా ఒక్కన వానచినుకు రాలకపోయినా, టీబీసీళ్ళు అమ్మి డబ్బు సంపాయించ వలసొచ్చినా, కుటీర పరిశ్రమల ప్రదర్శనం జరిగినా, కుటుంబనియంత్రణం ఉత్సవాలు జరిగినా, ఏమైనా, యెక్కడైనా రమాదేవికి తల మునిగిన పని. ఎక్కడిదీబలం? అతని కర్థంకాలేదు. ఆమెని ఆహ్వానించిన వాళ్ళలో కొంతరు అతనిక్కూడా రానూపోనూ ఛార్జీలిస్తారు. కాని కొందరివ్వరుఅప్పుడుచేతిచమురే–నాలుగ్గుంజీలు తీయించినాలుగణాలు పైనన్నట్టు.

భార్య తనకి దూరమైపోతూందేమో అని బెంగపడ్డాడు. కంచెకి పైనున్న వాళ్ళలా బెంగపడరు. అక్కడ ఎవరి కార్యక్రమాలు వాళ్ళవి.

ఒకస్త్రీ తారాజువ్వలాపైకిలేస్తూంటే, చుట్టుపక్కలవాళ్ళలో ఈర్ష్య తారాజువ్వలా లేస్తుంది. చూపుడు వేళ్ళు గురిపెట్టిన పిస్తోళ్ళవుతాయి. గుసగుసలు గుచ్చుకుంటాయి. వెకిలినవ్వులు కుడతాయి.

'ఏంరోయ్ రామనాథం... ఇలా నడిచొస్తున్నావు ...' తోటి గుమాస్తా ఆచారి అడిగేడు. ఆచారిగొంతుక ఆమడదూరం వినిపిస్తుంది.

'బజార్నించి ...'

'అదేవిటీ! గంట కిందట మీ ఆవిడ వ్యాన్‌లో వెళ్ళిపోతూ వూళ్ళో కనిపించింది. ఆవిడతో ఆడా మగాచాలామందున్నారు... నిన్నొదిలేసిందా... బజారుకి నువెళ్ళకుండా?'

రామనాథం జవాబు చెప్పలేదు.

ఆచారి కొంచెం దూరంలోవున్న బస్సుదాకా వెళ్ళి అక్కడున్న స్నేహితులతో అన్నాడు—

'ఒరే చూడండ్రా మన రామనాథంగాడు. వాడి పెళ్ళాం కార్లమీద షికార్లు కొడుతుంటే తను కాళ్ళ సవారీ చేస్తున్నాడు. దద్దమ్మ...' అమ్మలక్కలు కూడా జెలసీ కొద్దీ రమాదేవి మీద గుసగుస లారంభించేరు.

'గుర్రం! ఇలా తిరిగితే నీ ఆరోగ్యం చెడి పోతుంది. నీకార్యకలాపాలు కొంత తగ్గించుకో. కొంత విశ్రాంతి తీసుకో ...'

'విశ్రాంతికి తీరిక లేదండీ...'

ఆ జవాబు ఎన్నోసార్లు విని విసికిపోయేడు.

ఒక్కొక్కప్పుడు ఆమె విశ్వాసాన్ని కూడా శంకించేవాడు. ఆ అనుమానం అతన్ని మరీ కుంగదీసింది. మనిషి ఆత్మవిశ్వాసాన్ని కోలుపోతే ఇతరుల విశ్వాసాన్ని శంకిస్తాడు. హృదయవైశాల్యం పెరిగితే, ఇరుకులోంచి, యిరుల్లోంచి గాలి వెలుతుర్లోకొస్తే, కుళ్ళు కాలవలు, నూతి దగ్గర పదికుటుంబాల వాళ్ళు చేసే రొచ్చు, ఉమ్మడి మరుగుదొడ్ల రోతనించి విముక్తిపొందితే, మనసు, డెట్టాల్ పరిమళం, పరిశుభ్రత నిండితే విశ్వాసపు కుక్క కరవదు. కాని రామనాథాన్ని అది కాట్లకుక్కలా కరుస్తూంది.

రోడ్డుమీద నడుస్తున్నా, హోటలులో కాఫీ తాగుతున్నా, చివరికిఆఫీసులో పని చేసుకుంటున్నా, కొంటె చూపులు, అణుచుకొన్న నవ్వులు, హేళనగా ఆవులింతలూ, సకిలింపులూ అతన్ని వేటాడుతున్నాయి.

అంతస్తులలో రమకి తనకి చాలా తేడా వొచ్చింది. డబ్బు విషయంలో కూడా అంతే. ఎన్నో సంస్థలిచ్చే ఆనరోరియముల ద్వారా, పత్రికలు, పుస్తక ప్రచురణ సంస్థలు యిచ్చే రెమ్యూనరేషను వల్ల ఆమె బ్యాంకు బ్యాలెన్సు బాగా పెరిగింది. ఆర్థిక స్వాతంత్ర్యం

వున్న స్త్రీకి అదిలేని స్త్రీకి బంగారానికి, ప్లాస్టిక్కుకీవున్నంత తేడా.

'ఇరవై ఒకటో తారీకున హైద్రాబాదు వెళుతున్నా. టిక్కెట్టుకొని రిజర్వేషను చేయించండి...'

'అలాగే...'

ఆమె తనని రమ్మనలేదు. ఒకవేళ రమన్నా ఎందుకు. తన డిపార్టుమెంటల్ హెడ్డు వెంకట్రామన్ సెలవివ్వడానికి గునుస్తాడు వాడి నోరు మంచిదికాదు. ఓ మాటు నవ్వుతూనే అన్నాడు. 'మిస్టర్ రామనాధం. నువ్వు చేస్తే ఆఫీసులోనేనా పనిచెయ్, లేకుంటే మీ ఆవిడ దగ్గరైనా చెయ్యి' అని.

టిక్కెట్టుకొని రిజర్వేషను చేయించేడు.

ప్రయాణం రోజున భార్యని దిగబెట్టడానికి స్టేషను వరకూ వెళ్ళేడు.

సాయంత్రం ఏడుగంటలకి ఎక్స్‌ప్రెస్ వచ్చింది.

'ఇదేవిటి, రిజర్వేషనుమీ పేరుంది..'

రామనాధం చూసేడు. తన పేర వుంది. ఆ 'కూపే' లో యిద్దరే ప్రయాణీకులు. తను, ప్రొ॥ టి. శంకరయ్య.

రమ పేర టిక్కెట్టు కొనాలని, రిజర్వేషను చేయించాలని అతనికి తట్టలేదు. తన పేర ఆమె ప్రయాణం చేస్తుందనుకున్నాడు. తెలివి తెల్లవారింది.

'సరేలెండి – ఇప్పుడేం కొంపమునిగిపోయింది–' రమ సరుకుంది. కాని అతనికిసమాధానంగా లేదు. ఎవడీ ప్రొఫెసరు తిక్క శంకరయ్య? ముసిలాడా, కుర్రాడా...?'

రామనాధం కండక్టరు వెనక పడ్డాడు. ఏదైనా మార్పు చెయ్యడానికి ప్రయత్నిస్తానన్నాడు కండక్టరు. కాని లాభం లేక పోయింది. 'అయామ్ సారీ. ఈ రాత్రి ఆమె ప్రొఫెసర్‌తో ప్రయాణం చేసి తీరాల్సిందే. కాదంటే ప్రయాణం మానెయ్యాలి. అయినా గాభరాపడతారెందుకూ – ఆవిడకి మంచి సహాయం దొరికింది. హేపీగా వుండండి,' అని కండక్టరు నవ్వి మరో వైపు వెళ్ళేడు.

రామనాధానికి మతిపోయింది.

టైమై పోతోంది. మరో ఐదు నిమిషాల్లో బండి కదుల్తుంది.

ప్రొ॥ టి. శంకరం హడావుడిగా వచ్చేడు. ముప్పై ఐదేళ్ళుంటాయి. పిల్లిగెడ్డం. నోట్లో పైపు. అతని రిజర్వేషన్ చూసుకొన్నాడు.

ప్రొఫెసరు [illegible] తొందరగా మాట్లాడతాడు. "అహహహ" అని నవ్వుతాడు... కూపేలో కొస్తూనే రామనాధాన్నిచూసి "గుడీవెనింగ్" అన్నాడు. రమాదేవి ఓ వారగా వుంది. బెర్తుమీద ఓటాచి కేసుపెట్టి అటుతిరిగి ఆమెని చూశాడు. నోట్లోంచి పైపుతీసి– 'మీరు... రమా... ఓయస్ రమాదేవి!' అని అహ్హాహ్హా అని నవ్వేడు.

రమాదేవి అతనికి నమస్కారం చేసి భర్తని పరిచయం చేసింది.

'మీ రిద్దరూ హైద్రాబాదొస్తున్నారా వెరీగుడ్ – ప్రయాణం హేపీగావుంటుంది. అహ్హాహ్హా...' పైపు గుప్‌గుప్ మనిపించి రామనాధం మొహమ్మీద కొదిలేడు పొగ.

'నేను రానండీ, ఆమే వస్తోంది...'

'అలాగా... వెరీగుడ్ – నేను మీ భార్యని బోరు కొట్టి పిచ్చెక్కిస్తానేమో అని భయంగా వుంది... అహ్హా' పైపు తీసి నవ్వి, మళ్ళీ పైపు నాలుగు దమ్ములాగేడు.

రామనాధం జరిగిన పొరపాటు చెప్పేడు.

గంట మోగింది. గార్డు విజిలూదేడు ఇంజనరిచింది. రామనాధం కిందకి దిగేడు.

'మిస్టర్ రామనాధం. బెంగపడకు. హాయిగా నిద్రపో. ఈ రాత్రికి మీ ఆవిడ పూచీ నాది... అహ్హాహ్హా...'

ఝుఫ్ ఝుఫ్ రైలు కదిలింది.

రమాదేవికి ఢిల్లీలో వుద్యోగం అయినప్పుడే రామనాధం గుర్రం మీంచి పడిపోయేడు. స్త్రీలకి సంబంధించిన ఒక అంతర్జాతీయ సంస్థలో భారతదేశంలో అధికారిణిగా ఆమె నియమించబడింది. ఢిల్లీనుంచి లండను, న్యూయార్కు, పారిస్, బాన్ మొదలైన నగరాలు వుద్యోగరీత్యా తరచు వెళుతూంటుంది.

ఆమె వెళ్ళి పోయింది.

మరి తిరిగి రాలేదు.

గుర్రం పారి పోయింది.

అందుకే రామనాధానికి గుర్రమంటే భయం.

అందుకే రాత్రి సినిమాలో గుర్రం నాలుక్కాళ్లూ ఎగరేసి ఛంగున మీదకి దూకినట్లయి మూర్ఛపోయాడు పాపం రామనాధం.

□□□

